Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

# వేసవి వేళ.. ఆఫర్ల మేళా

## క్యాష్‌బ్యాక్‌లు, రాయితీలతో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సందడి

## 7వ తేదీతో ముగింపు

హైదరాబాద్: దిగ్గజ ఇ-కామర్స్ సంస్థలైన అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లు వేసవికాల ఆఫర్లతో ముందుకొచ్చాయి. 'సమ్మర్ సేల్, సమ్మర్ కార్నివల్' పేరుతో 4న ప్రారంభమైన ఈ ఆఫర్ల సందడి 7వ తేదీ వరకు కొనసాగనుంది. ఇందులో భాగంగా స్మార్ట్ ఫోన్లు సహా పలు రకాల ఉత్పత్తుల ధరలపై రాయితీలను కంపెనీలు ఇస్తున్నాయి. నోకాస్ట్ ఈఎంఐ సదుపాయంతో పాటు ఎక్స్ఛేంజీ ఆఫర్లను కూడా ప్రకటించాయి.

**అమెజాన్:** అమెజాన్ సమ్మర్ సేల్ ఆఫర్లలో భాగంగా స్మార్ట్‌ఫోన్లు, వాటి ఉపకరణాలపై 40 శాతం వరకు రాయితీని ఆయా కంపెనీలు అందిస్తున్నాయి. శామ్‌సంగ్, వివో, ఒప్పో, షియోమీ, ఐఫోన్ లాంటి ప్రముఖ బ్రాండ్లు తమ స్మార్ట్‌ఫోన్ల ధరల్లో భారీ తగ్గింపును ప్రకటించాయి. అంతేకాకుండా ఎస్‌బీఐ డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లింపులు చేసినట్లయితే తక్షణమే 10 శాతం తక్షణ క్యాష్‌బాక్‌ను (నగదు తిరిగి వెనక్కి) పొందొచ్చు. నోకాస్ట్ ఈఎంఐ (నెలవారీ వాయిదాల పద్ధతిలో) సదుపాయంతో పాటు పాత ఫోన్ల ఎక్స్ఛేంజీపైనా ఆకర్షణీయ ఆఫర్లను అమెజాన్ ప్రకటించింది. అలాగే ల్యాప్‌టాప్‌లు, టీవీలు లాంటి ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై 60% వరకు, దుస్తులపై 80% వరకు, గృహోపకరణాలు 75% వరకు, నిత్యావసర సరుకులపై 40% వరకు ధరల్లో తగ్గింపును పొందే అవకాశం కల్పిస్తోంది.

**ఫ్లిప్‌కార్ట్:** ఫ్లిప్‌కార్ట్ మొబైల్ 'సమ్మర్ కార్నివల్' కింద నోకియా, శామ్‌సంగ్, రెడ్‌మీ, వివో, ఒప్పో బ్రాండు స్మార్ట్‌ఫోన్ల ధరల్లో భారీ రాయితీలను ప్రకటించింది. అమెజాన్‌లో మాదిరి నోకాస్ట్ సదుపాయం, ఎక్స్ఛేంజీ ఆఫర్లను కూడా ఫ్లిప్‌కార్ట్ అందిస్తోంది. యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డుతో కొనుగోలు చేస్తే 10 శాతం క్యాష్‌బ్యాక్‌ను కూడా పొందొచ్చు.